# Google Meet

**Google Ireland Limited ("Google")**
Gordon House, Barrow Street, Dublin 4, Ireland
https://support.google.com/

*అమలులోకి వచ్చే తేదీ: డిసెంబర్ 21, 2020*

**ఒప్పంద సారాంశం**

- EU చట్టానికి అనుగుణంగా, ఈ ఒప్పంద సారాంశం, మా సర్వీస్ ఆఫర్‌లోని ప్రధాన అంశాలను వివరిస్తుంది[1].
- వివిధ సర్వీస్ ఆఫర్‌లను పోల్చి చూడటంలో మీకు సహాయపడాలనే ఉద్దేశంతో ఇది రూపొందించబడింది.
- మా సర్వీస్ ఆఫర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం ఇతర డాక్యుమెంట్‌లలో అందుబాటులో ఉంటుంది.

**సర్వీస్‌లు**
Google Meet అనేది, ఒక వెబ్ ఇంటర్‌ఫేస్ లేదా యాప్ ద్వారా వివిధ పరికరాలలో, అలాగే ప్లాట్‌ఫామ్‌లలో అందించబడే ఒక వీడియో-కమ్యూనికేషన్ సర్వీస్. Google Meet ద్వారా కమ్యూనికేట్ చేయడానికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం అవుతుంది. Google Meet అనేది Google అందించే ఒక ప్రోడక్ట్, ఇది సముచితమైన నైపుణ్యంతో, అలాగే శ్రద్ధతో రూపొందించబడింది, కానీ సర్వీస్ క్వాలిటీని కనిష్ఠ స్థాయిలలో అందించడం అనేది జరగదు.

**ధర**
Google Meet ఉచితంగా అందించబడుతుంది, దాని వినియోగం Google సర్వీస్ నియమాలను (https://policies.google.com/termsలో అందుబాటులో ఉంటాయి) పాటిస్తున్నారా లేదా అన్న దానికి లోబడి ఉంటుంది.

**వ్యవధి, రీ-యాక్టివేషన్, ఉపసంహారం**
Google Meetను మీరు సైన్ అప్ చేసిన వెంటనే ఉపయోగించుకోవచ్చు. మీరు Google Meetను నిర్ణీత సమయం పాటు ఉపయోగించాలి అని నిబంధనలు ఏవీ ఉండవు, ఏ సమయంలో అయినా మీరు దాన్ని ఉపయోగించడం ఆపివేయవచ్చు.

**వైకల్యాలు ఉన్న ఎండ్ యూజర్‌ల కోసం ఫీచర్‌లు**
మీరు Google Meetలో స్క్రీన్ రీడర్‌ను, కీబోర్డ్ షార్ట్‌కట్‌లను ఉపయోగించి, ఏ వ్యక్తి అయితే మాట్లాడుతున్నారో, ఆ వ్యక్తి మాటలకు క్యాప్షన్‌లను ప్రదర్శించవచ్చు. https://www.google.com/accessibility/లో మరిన్ని వివరాలు అందుబాటులో ఉన్నాయి.

**ఇతర సంబంధిత సమాచారం**
కస్టమర్ సపోర్ట్ విభాగం: https://support.google.com/ లో Google Meetకు సంబంధించి సహాయం / సపోర్ట్ అందుబాటులో ఉంటుంది.
వివాదాలు: https://ec.europa.eu/consumers/odr/main/?event=main.adr.show2 లో లిస్ట్ చేయబడిన ఒక ప్రత్యామ్నాయ వివాద రిజల్యూషన్ ప్రొవైడర్ వద్దకు గానీ, లేదా మీ దేశానికి సంబంధించిన చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా మరొక ప్రొవైడర్ వద్దకు గానీ మీరు ఫిర్యాదును తీసుకువెళ్లవచ్చు. మరిన్ని వివరాలు Google సర్వీస్ నియమాలలో అందుబాటులో ఉన్నాయి.
సెక్యూరిటీ సంఘటనలు: సెక్యూరిటీ లేదా గోప్యతకు సంబంధించిన ఈవెంట్‌లు సంభవించినప్పుడు, ఎటువంటి ఆలస్యం లేకుండా వాటిని గుర్తించి, ప్రతిస్పందించడానికి వీలుగా Google ఒక ఖచ్చితమైన 24/7 సంఘటనా మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తుంది. మీ ఆన్‌లైన్ సెక్యూరిటీని మేనేజ్ చేయడంలో మీకు సహాయపడటానికి, Google, ఒక Google సెక్యూరిటీ చెక్ లిస్ట్‌ను కూడా అందిస్తుంది.
వ్యక్తిగత డేటా: Google Meetకు సైన్ అప్ అవ్వాలంటే, మీరు మీ పేరును, ఇమెయిల్‌ను, అలాగే ఫోన్ నంబర్‌ను అందించాల్సి ఉంటుంది. మీరు Google Meetను ఉపయోగిస్తున్నప్పుడు, Google సేకరించే వ్యక్తిగత డేటాకు సంబంధించి మరింత సమాచారాన్ని Google గోప్యతా పాలసీ (https://policies.google.com/privacy లో అందుబాటులో ఉంటుంది) అందిస్తుంది. మీకు, Googleకు మధ్య ఒప్పందంలో గానీ, లేదా ఈ సారాంశంలో గానీ Google గోప్యతా పాలసీ అనేది భాగం కాదు.

[1]యూరోపియన్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ కోడ్‌ను (OJ L 321, 17.12.2018, పే. 36) ఏర్పరచిన డిసెంబర్ 11 2018 నాటి యూరోపియన్ పార్లమెంట్, యూరోపియన్ కౌన్సిల్ తాలూకు డైరెక్టివ్ (EU) 2018/1972లోని ఆర్టికల్ 102(3).